“సముద్ర ఆవరణ వ్యవస్థ” (Episode-39)

( Major Marine Eco-system of the world and challenges )

తెలుగు సేత : డా సమ్మెట గోవర్ధన్

పాత్రలు – సంక్షిప్తం గా

నెరేటర్ – నె

ప్లాస్టిక్ బ్యాగ్ – పి.బి

సముద్రం – స

నీలి తిమింగలం – నీ. తి

లెథర్ బ్యాక్ టర్టిల్ – లీధ.బ్యా.ట

( వరదలు వచ్చిన నది... నీరు రాళ్ళ మీద ప్రవహించినప్పుడు అయ్యే గల గల శబ్దాలు )

నెరేటర్ అది అసామాన్యమైన వేగంతో కదిలింది. తీవ్రంగా అటు ఇటు వొరుగుతూ ఏంతో వేగంగా ఊగుతూ వెళ్ళింది. అది మునగకపోవడం ఆశ్చర్యకరం. అది ప్రవాహం నుండి తీరానికి, విశాల సముద్రంలోకి కొట్టుకుని పోయింది. మేల్కొనే వరకు కొన్ని గంటలు గడిచింది. అప్పటికి అదెక్కడుందో తెలుయడం లేదు. (తేలిక పాటి అలల ధ్వనులు – దూరంగా సీగల్ పక్షి అరుపులు) దాని చుట్టూ ఏటు చూసినా విశాలమైన నీలి సముద్రపు నీరు. ఏంతో విచారం, భయం కలిగింది.

ప్లాస్టిక్ బ్యాగ్ హల్లో ! నాకు సహాయపడండి. నేనెక్కడున్నానో ఎవరైనా చెప్పగలరా ?

నెరేటర్ సుధీర్గ విరామం. నిశ్శబ్దం తరువాత గొంతు వినిపిస్తుంది.

సముద్రం ( గర్వంగా / తల బిరుసుగా ) నేను సముద్రాన్ని

ప్లాస్టిక్ బ్యాగ్ (ఉత్సాహం లేకుండా ) నన్ను క్షమించండి. కాని ఎవరు మాట్లాడేది?

సముద్రం (దయ లేకుండా ) నన్ను వెక్కిరిస్తున్నావా ? నేను సముద్రాన్ని. నేనెవరో నీకు తెలియక పోవడమేమిటి ?

నెరేటర్ సముద్రం ఎంతో అధికారికంగా మాట్లాడసాగింది. సముద్రమంటే ఏమిటో ఈ ప్రపంచానికంతా తెలుసు. ఎవరికైనా నేను తెలియకపోవడమేమిటి ? ప్రతి ఖండ తీరానికి అవి కలిగి ఉన్న దేశాలకు నా అస్థితం గూర్చి తెలుసు. అది అరణ్యాలకు వర్షాన్నిస్తుంది. గ్రహానికి ఆక్సిజన్ అందిస్తుంది. అక్కడ

| | |
|---|---|
| | ఆవాసం ఉండే ప్రజలకు వైవిధ్యం గల ఆవాసాలను, నిరంతరాయంగా ఆహార సరఫరాను అందిస్తోంది. |
| ప్లాస్టిక్ బ్యాగ్ | ( సాదు స్వభావంతో ) నన్ను క్షమించండి. నేను మీ గూర్చిన కథలనే విన్నాను. మీ అమితమైన శక్తి, మీ యొక్క దాతృత్వం గూర్చీ విన్నాను. కాని మిమ్ములను, మీలో ఆవాసం ఉండే జీవులను ఎన్నడూ చూడలేదు. దయచేసి కోపం తెచ్చుకోకండి. |
| నెర్రేటర్ | సముద్రం ఎంతో గర్వంగా ఉంటే అమాయకమైన తన కొత్త అతిథి గూర్చి విచారపడింది. |
| సముద్రం | (అసౌకర్యపడి ) నేను కోపం తెచ్చుకోలేదు. మీ అజ్ఞానానికి ఆశ్చర్య పడుతున్నా. భూగోళం పై జీవం అస్థిత్వంలోకి రావడానికి నేనెంతగా తోడ్పడిందీ నీకు అర్థం కాక పోయుండవచ్చు. అన్ని మొక్కలు, జంతువులూ నన్ను తమ పుట్టిల్లుగా భావించడం నీకెలా తెలియక పోయిందో అర్థం కాకుండా ఉంది. జీవం  మొదట నాలో పుట్టి ఆ తరువాత అంతటా విస్తరించింది. నువ్వు కంటితో చూడలేని ప్రాణులు నాలో ఆవాసం ఉండటం తెలియక పోతే ఫరవాలేదు. కాని పెద్దవైన జీవుల గూర్చి ఎలా తెలియదు ? సొరచేపలు, తాబేళ్ళు మరియు పీతల గూర్చి వినలేదా ? భూమి పై గల అతి పెద్ద ప్రాణి, నీలి తిమింగలం మాటేమిటి ? |
| నెర్రేటర్ | అతిథి చుట్టూ చూశాడు. అతడు తీరం నుండి చాలా దూరం వచ్చాడు. ఎలా ప్రయాణించాడో తెలియ రాలేదు. నీలి రంగు తప్ప మరేం కనిపించడం లేదు. |
| | ( తేలిక పాటి అలల ధ్వనులు ) |
| ప్లాస్టిక్ బ్యాగ్ | ( సాదు స్వాభావంతో ) నేను మరోసారి క్షమాపణలు చెబ్తున్నా..కాని నాకేం కనిపించడం లేదు. మీరంటున్న జీవులేవీ కనిపించడం లేదుగా ? |
| సముద్రం | ( కోపంతో ) నీ కెంత ధైర్యం... నా అంతర్భాగాల్లో సైతం జీవం ఉంది తెలుసా ? |
| నెర్రేటర్ | సముద్రానికి మళ్ళీ కోపమొచ్చింది. అతిథి కలవరపడ్డాడు. సముద్ర అంతర్భాగాల్లోకి ప్రయాణిస్తే కాని ఈ సమస్యకు పరిష్కారం లభించదనిపించింది. |
| సముద్రం | ( ఒక తండ్రి గొంతు లో ) అంత భయపడాల్సిన పని లేదు. సాహసకృత్యం చేయడానికిదే సమయమనుకుంటా. నీ కెలాంటి ప్రమాదం జరగకుండా చూస్తానని ప్రమాణం చేస్తున్నా. నీ ఊహాకందని విషయాలు చూపిస్తా కళ్ళు, చెవులు తెరిచి ఉంచి, మనస్సు పెట్టి వినండి. |
| నెర్రేటర్ | లోతుల్లోకి ప్రయాణం చేయాలని సముద్రం నిర్ణయించింది. అక్కడ జీవులు |

బ్రతికే విధానాలు మరెక్కడా కనిపించవు. ప్రతి అన్వేషణ యాత్ర సరికొత్త జీవులను వెలుగులోకి తెస్తోంది. ఈ అన్వేషణ జంట అట్లాంటిక్ సముద్రం మధ్య లోతుల్లోకి వెళ్ళడం ప్రారంభించింది. లోతుల్లోకి వెళ్తున్న కొద్దీ వెలుతురు తగ్గి పోతోంది. నీరు చీకటిమయమై పోవడం, చల్లగా మారడం కూడా గమనించవచ్చు.

( బుడగలు పైకి వచ్చే ధ్వనులు )

ప్లాస్టిక్ బ్యాగ్ — ( అసౌకర్యంగా ) ఇక్కడ ఎవరూ నివసించేట్లుగా కనిపించడం లేదు. ఇక్కడెంత చీకటిగా, చల్లగా ఉందో. ఇక్కడ ఏదైనా ఎందుకు నివసించాలనుకొంటుంది ? ఒకవేళ జీవించినా, ఎప్పటికైనా దాన్నెలా చూడగలం ? ముమ్మాటికీ మీరు జోక్ చేస్తున్నట్లనిపిస్తుంది. దయచేసి మనం తిరిగి వెళ్దామా ?

సముద్రం — ( దయ లేకుండా ) హుష్ ! మీరు అంతగా మాట్లాడకుండా ఉండి కొంతైనా గమనించండి. నేనింతకు ముందే చెపినట్లు, కళ్ళు బాగా తెరచి ఉంచి మీకేం కనిపిస్తోందో నాకు చెప్పండి.

నెరేటర్ — మంచు లాగా చల్లగా, చిమ్మ చీకటిగా, భరించలేని ఒత్తిడి ఉన్న సముద్ర లోతుల్లో జీవం ఎలా ఉండగలదో ఊహించడం కష్టం. కాని అక్కడ జీవం ఉంది. మనకు తెలియని గ్రహాంతర జీవం ఉంది. మనం చూసిన జీవుల కంటే భిన్నమైన జీవులు ఈ చీకటి లోతుల్లో ఉన్నాయి. పెద్ద వైన నోళ్ళతో పదునైన పళ్ళు గల చిన్న చేపలు, తలపై కాంతి బుగ్గలు ఉన్న చేపలు, ఎర్రని మెరుపు గల రొయ్యలను పోలిన జంతువులూ, పారదర్శకమైన జెల్లీ ఫిష్, గుడ్డి సొర చేపలు ఎన్నో ఉన్నాయి. ఈ జీవులు ఎటువైపు చూచినా ఎరుపు మరియు ఆకుపచ్చని మెరుపులు వెదజల్లడం గమనించవచ్చు. వారు మెల్లిగా, లోతుల్లోకి వెళ్తున్న సమయంలో వేగంగా కదులుతున్న భారీ పరిమాణం గల జీవొకటి వారి ముందు కనిపించింది. ఆ చీకటిలో ఉత్సాహం లేకుండా ఉన్న అతిథి భయపడి పోయాడు.

( సౌండ్స్ ఆఫ్ స్క్వ్యాష్ )

ప్లాస్టిక్ బ్యాగ్ — ( బిగ్గరగా, భయం నిండిన గొంతుతో ) నన్ను గాయపరచకు.

సముద్రం — ( తండ్రి వలె ) చిన్నవాడా ప్రశాంతంగా ఉండు. నిన్ను రక్షిస్తానని ఇది వరకే చెప్పా. నీకే హాని జరగకుండా చూస్తాగా.

నెరేటర్ — ఒక బస్సు అంత పరిమాణం, 8 పొడవైన చేతులు మరియు ఇంకా పొడవైన స్పర్శకాలు గల ఒక జైయింట్ స్క్విడ్ వచ్చి అతిథి ఎదురుగా ఆగింది. డిన్నర్ ప్లేట్ అంత పెద్దవైన కళ్ళతో అతడిని పరీక్షించి చూసింది. అతిథి కన్నా దానికి ఎక్కువ ఉత్సుకత. దానితో అతిథి బాగా భయపడి పోయాడు.

ప్లాస్టిక్ బ్యాగ్ ( తడబడుతూ ) నువ్వెవరు ? దయచేసి నన్ను తినకు నన్ను రక్షిస్తానని సముద్రం మాట ఇచ్చింది.

జైయింట్ స్క్విడ్ ( చిలిపిగా నవ్వుతూ ) నేను నిన్నేం తినను గాని. నాదో ప్రశ్న... నువ్వెవరు ? ఈ చుట్టుపక్కల నిన్నెన్నడూ చూడలేదే.

ప్లాస్టిక్ బ్యాగ్ నేను నేల మీది నుంచి వచ్చాను. సముద్రం నాకు చుట్టుపక్కలా చూపిస్తోంది. నన్ను సముద్రం అడుగు భాగంలోకి తీసుకెళ్తుంది. ఇక్కడెంత చీకటిగా ఉందో ... ఈ మెరుపుల జీవులు నన్ను భయపెడుతున్నాయి. నువ్వింత పెద్దగా పెరిగావే ఏంతింటావు ?

నెర్రేటర్ జైయింట్ స్క్విడ్ తన చుట్టు పక్కల ఉన్న అనేక జీవులను తానే విధంగా తింటుందో వివరించబోయేంతలో , దాని కన్నా ఇంకా పెద్దదిగా, సుమారు రెండు రెట్లు పొడవున్న చతురస్రాకార తల ఉన్న ఓ జీవి పై నుండి కిందికి అకస్మాత్తుగా దాన్ని తీసుకొనిపోయి, నోట్లో వేసుకుంది... అది వచ్చిపోయినంత తొందరలో మాయమైపోయింది. అతిథి గడగడా వణికిపోతూ...మాట్లాడడానికి ధైర్యం తెచ్చుకొని

ప్లాస్టిక్ బ్యాగ్ ( ఉత్సాహం లేకుండా ) నేనది చేసానా ? నావల్లే అది ఆహారమైపోయిందా ?

సముద్రం ( నిజం మాట్లాడుతున్నట్లుగా ) ఇది ఇక్కడి జీవన విధానం. జంతువులూ తింటాయి. అవే జంతువులూ ఆహారమై పోతుంటాయి కూడా. కాని అది ఏనాటికీ నీ వల్ల కాదు. ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని జీవులన్నింటికీ తెలుసు. నువ్వేం విచారించకు. మన ప్రయాణం సాగిద్దాం.

నేరేటర్ మన అతిథి ఎంతో నిరుత్సాహంగా ఉన్నప్పటికీ, ఉత్సుకత మాత్రం తగ్గిపోలేదు. సముద్రం అడుగుదాకా వెళ్ళాలని నిశ్చయించుకున్నాడు. చీకట్లోనే వారి ప్రయాణం కొనసాగింది. ఈ క్రమంలో వారొక బయాసిస్ దగ్గర కొచ్చారు. ఈ ప్రాంతమంతా జీవంలో తొణికిసలాడుతోంది. అక్కడ పీతలు, ఈల్స్, నత్తలు మరియు ఆక్టోపెస్ లు కనిపించాయి పెద్ద గొట్టాలు, వాటిపైన గల ఎర్రని ఈకల వంటి నిర్మాణాలు కొట్టొచ్చినట్లు కనిపించాయి. వాటి మధ్య గడ్డ కట్టించే నీళ్ళలోకి నల్లని మేఘాలు పంపిస్తున్న ఓ చిమ్నీ నిలబడింది.

ప్లాస్టిక్ బ్యాగ్ ( ఆసక్తితో ) మనమెక్కడున్నాం ?

సముద్రం దీన్ని హైడ్రో థర్మల్ వెంట్ అంటారు. దీన్ని ఎక్కువ మంది ప్రజలు చూసిగాని, వినిగాని ఉండరు. నువ్వెంతో అదృష్టవంతుడివి . ఇక్కడ నిజంగాఎంతో

| | |
|---|---|
| | వేడిగా ఉన్న నీరు, భూమిలోని అగ్ని పర్వత శిలల నుండి, భూమిలోని పగుళ్ళ నుండి వచ్చే వేడి నీరు. ఇవి భూమి పై కనిపించే వేడి నీటి బుడగల్లాంటివే. |
| ప్లాస్టిక్ బ్యాగ్ | ( ఆసక్తితో ) అది మరిగే నీటి అంత వేడిగా ఉంటుందా ? |
| సముద్రం | ఇంకా వేడిగా ఉంటుంది. అయితే ఈ లోతులోని పీడనం వల్ల అది మరగదు.. |
| ప్లాస్టిక్ బ్యాగ్ | నీరు అంత వేడిగా ఉన్నప్పటికీ, ఇక్కడ యింత జీవం ఎందుకుంది ? |
| సముద్రం | ( కొంత ఉద్రేకంతో ) ఇక్కడ రెండు విషయాలు జరుగుతున్నాయి. ఈ నీరు వచ్చినప్పుడు తనతో బాక్టీరియా పెరగడానికి వినియోగాపడే ఖనిజాలను తీసుకొని వస్తుంది. ఆ తరువాత బాక్టీరియాను మరింత పెద్దావిగా ఉన్న జీవులు,........ఈ విధానం ఇలా కొనసాగుతుండటం వల్ల ఇక్కడ జీవం తొణికిసలాడుతోంది. సముద్రం అడుగుభాగంలో కన్నా, ఈ వెచ్చని ప్రాంతాల్లో 10,000 నుండి 1,00,000 రెట్లు ఎక్కువ సాంద్రత ఉంటుంది. |
| ప్లాస్టిక్ బ్యాగ్ | ( కొద్దిగా చిరాకు పడుతూ ) కాని అవి ఈ వేడినెలా తట్టుకొంటాయన్నది వివరించలేదు. |
| సముద్రం | ( ప్రశాంతంగా ) అవునవును. నేనదే చెప్పబోతున్నా. నువ్వు కూడా దాని గూర్చి ఆలోచించు. మనం ఉన్న ఇక్కడ ఎంత చల్లగా ఉందో నీకు తెలుస్తోందిగా ? |
| ప్లాస్టిక్ బ్యాగ్ | ( చిరాకుతో ) అవుననుకో, నేనెంతో సమయం నుండి గడ్డకడుతున్నా. ( సౌండ్స్ ఆఫ్ టీత్ చాట్టరింగ్ ) |
| సముద్రం | ( ప్రశాంతంగా ) ముమ్మాటికీ నిజం. మనం ఎంతో సమయం నుండి మన చుట్టూ ఈ అతి వేడి నీరున్నా, అది ఇక్కడున్న అతి చల్లని నీటితో ఎంతో వేగంగా కలిసిపోతోంది. అయినప్పటికీ ఈ ద్వారం దగ్గరగా ఉన్న జీవులేవి సజీవంగా మండిపోవు. కాని సముద్రం, అడుగున ఈ చీకటి, చల్లటి ప్రాంతాల్లో ఇతర ఆవరణ వ్యవస్థలు నెలకొని ఉన్న విషయం నువ్వు గుర్తుంచుకోవాల్సి ఉంటుంది. దురదృష్టవశాత్తూ వాటిని గూర్చి తెలుసుకొనే సమయం లేదు. బదులుగా మనం మరొక చల్లని ప్రాంతానికి వెళదాం. అయితే అదంత చీకటిగా ఉండదు. |
| ప్లాస్టిక్ బ్యాగ్ | ( ఉత్సాహం లేకుండా ) రావడానికి నేను సిద్దంగా ఉన్నాను. ఆ స్పెర్మ్ వేల్ గూర్చి తలచుకొంటే ఇప్పటికీ వణుకు పుడుతోంది. |
| నెరేటర్ | సముద్రం, దాని అతిథి దక్షిణం వైపు దక్షిణ సముద్రం దిశగా వెళ్ళ సాగారు. దక్షిణ సముద్రం...భూమి దక్షిణ భాగంలో ఉన్న అంటార్కిటికా ఖండాన్ని మరియు దక్షిణ ధృవాన్ని కలిగి ఉంది. పూర్తిగా మంచుతో నిండి ఉన్న ఈ |

ఖండం చరిత్ర కాలం నుండీ మానవ ఆవాసాల్ని కలిగి లేదు. కాని దాని చుట్టూ ఉన్న సముద్రం ఓ భిన్న కథనం చెబుతుంది.

( సౌండ్స్ ఆఫ్ ఎ వేల్ స్ప్రే )

| | |
|---|---|
| ప్లాస్టిక్ బ్యాగ్ | ఆ నీళ్ళు చిమ్మడమేమిటి ? అదీ అక్కడ ఆ ఉపరితలంలో ? |
| సముద్రం | ( ఉద్రేకంతో ) అవునవును అదెంతో ఆసక్తి కరంగా ఉంది. |
| ప్లాస్టిక్ బ్యాగ్ | ( వ్యాకులతతో ) ఆసక్తికరంగానా ? నాకైతే అలా అనిపించడం లేదు ఇప్పుడేం జరుగుతుందో ? |
| సముద్రం | ( ఉద్రేకంతో ) భూమి మీద ఉన్న అతిపెద్ద జంతువు నా జలాల్లో జీవిస్తుందోనని చెప్పిన విషయం గుర్తుంచుకో... అదక్కడ ఉంది. ఆ నీళ్ళు చిమ్మడం నీలి తిమింగలం పనే... వాటిని శతాబ్దాలుగా పడుతున్నారు. ఇక కొన్ని మాత్రమే మిగిలి ఉన్నాయి. వాటిని చూడటం అరుదే. మనం వెళ్ళి హలో చెబుదామా ? |
| ప్లాస్టిక్ బ్యాగ్ | నన్ను మీరు రక్షిస్తారన్న మీ మాటకు కట్టుబడి ఉంటున్నారా |
| సముద్రం | ( ప్రశాంతంగా ) నా మాట మీద నమ్మకముంచు. |
| ప్లాస్టిక్ బ్యాగ్ | స్పెర్మ్ వేల్ లాగే  నీలి తిమింగలం కూడా జైయింట్ స్కిడ్ లను తింటుందా ? |
| సముద్రం | ( ప్రశాంతంగా ) నువ్వింతటితో ఆగడం మంచిది. మనం వెళ్తున్నాం. దాన్ని నువ్వే అడుగు. |
| నెరేటర్ | నీలి తిమింగలం భూమిపై జీవిస్తున్న అతిపెద్ద జంతువు. అదెంత  పెద్దదిగా ఉంటుందంటే 15 మంది ఒకరి తరువాత మరొకరు పొడవుగా పడుకున్నంత . దాని దగ్గరగా వెళ్ళాలంటే ఎంతగా భయపడాలో నువ్వూహించుకో. కాని అందుకు కారణం లేదనుకో. అవి నీ బొటన వేలి గోరంత పరిమాణంలో ఉన్న జీవులను తింటుంది... అతిధికేం  తెలియలేదు. అయినప్పటికీ దాని దగ్గరికెళ్ళి అడగడానికి ధైర్యం చేసింది. |
| ప్లాస్టిక్ బ్యాగ్ | ( నిరుత్సాహంగా ) సర్....ఇలా అడుగుతున్నందుకేం అనుకోవద్దు. దయచేసి మీరేం తింటారో నాకు చెప్పరా ? ఇంతకు ముందు మేం చూసినట్లుగా మీరు జైయిండ్ స్కిడ్  తింటారని అనుకొన్నా. కాని అలా కాదని సముద్రం చెబుతోంది. |
| నీలి తిమింగలం | ( వేగంగా మాట్లాడుతూ) మంచిది. అలా కాదు. నువ్వు వాటిని చూడలేవు. మన కిందుగా ఉన్న నీటిలో అవున్నాయి. కిందుగా క్రిల్ అనే అతి చిన్న జీవులతో ఏర్పడిన ఎర్రని కార్పెట్ ఉందే అవి. నా ఆకారాన్ని బట్టి వాటి నెంతగా తినాలో ఊహించుకో. కాని అలా కాదు. నే చెబుతున్నా. రోజుకు నేను 4 కోట్ల క్రిల్ లనే తింటాను. ఒక కోటిలో ఎన్ని సున్నాలుంటాయో తెలుసా ? 7. అది చాలా ఎక్కువ. ఆ క్రిల్ లను  బరువులోకి మారిస్తే, నేను రోజుకు 4000 కిలోల క్రిల్ లను తింటాను. |

నెర్రేటర్ — నీలి తిమింగలం గొప్ప మాటకారిలా ఉంది. అది చిన్న అన్వేషకుడు మాట్లాడటానికి ఏ మాత్రం అవకాశం ఇవ్వలేదు. మాటలు కొనసాగింది.

నీలి తిమింగలం — ( వేగంగా మాట్లాడుతూ ) 4000 కిలో గ్రాములు దాన్ని అర్థం చేసుకోవాలంటే ఒక ఏనుగు కన్నా ఎక్కువ బరువనుకో. నేను చాలా ఎక్కువగా మాట్లాడుతున్నానా ? ఒక్కోసారి నేనలాగే మాట్లాడతానని అంటారు. నేనెంత తింటానో నువ్వు బాగా అర్థం చేసుకోవడానికే.....నేను ఎలా తింటానో నువ్వు చూడలేవు కాబట్టి.

ప్లాస్టిక్ బ్యాగ్ — ఊహ్...

నీలి తిమింగలం — క్రిల్ లు అంటార్కిటికా సముద్రాన్ని ఇష్టపడతాయి. అందుకే నేనిక్కడికి వచ్చా. నీ విప్పుడు వచ్చిన ప్రదేశంలో ఉన్నట్లే ఇక్కడ కూడా ఎన్నో పోషకాలుంటాయి. సముద్ర లోతుల్లోంచి వచ్చే ఈ పోషకాలను తినడానికి ఎన్నో జీవులు వస్తాయి. అదొక ఆహార గొలుసు. అదేంటో నీకు తెలుసనుకుంటున్నా. నేనూ ఆ ఆహార గొలుసులో ఓ భాగం. నాలాగే మరెన్నో ఇతర జీవులు. అందులో సీళ్ళు, పెంగ్విన్ లు స్క్విడ్ లు, ఒర్కాస్, టెర్న్ లు మరియు ఆల్బట్రాస్, పక్షులు అంటార్కిటికా చుట్టూ కన్పిస్తాయి. ఇవన్నీ క్రిల్ లను తినడానికి వస్తాయి. వాటిని తినే ఇతర జీవులూను.

ప్లాస్టిక్ బ్యాగ్ — ( సాదు స్వభావంతో ) నేనొక్క స్క్విడ్ నే చూసా.

నెర్రేటర్ — నీలి తిమింగలం వినదలచుకోలేదు. తాను చెప్పేది వినడానికొకరు దొరకడం డానికి గగుర్పాటు కలిగిస్తోంది. దక్షిణ సముద్రంలో నివసించే ఇతర జీవుల గూర్చి అది చెబుతూనే ఉంది. దాని మాటలతో తలనొప్పి రాక ముందే త్వరగా తప్పుకుందామన్నట్లు సముద్రం....అతిథికి సైగ చేసింది. వారికి మరో నీలి తిమింగలం ఏమీ కనిపించలేదు. కాని వాటి ప్రయాణం కొనసాగించాయి. దక్షిణ సముద్రం వదిలి పెట్టె ముందు వాటికి నీటిలో ఎగురుతున్న పెంగ్విన్ లు కనిపించాయి. అవి అలలపై స్వారీ చేస్తున్నాయి. అలాగే ఎంపరర్ పెంగ్విన్ వెంటపడిన లియో పార్డ్ సీల్ నూ చూసారు ( అలల ధ్వనులు ) దక్షిణ సముద్రంలో అన్వేషించడానికెంతో ఉంది. కాని సమయం గడిచిపోతోంది. చూడాల్సిన వెన్నో ఇంకా ఉన్నాయి.

సముద్రం — మనం ఆస్ట్రేలియా తీరం చుట్టూతా వెళ్ళబోతున్నాం. ఇది ఆసియా ఈశాన్య తీరానికి మీదుగా, అమెరికా పశ్చిమ తీరానికి క్రిందుగా ఉంటుంది, నువ్వు చూడాల్సిన ఆకర్షణీయమైన పర్యావరణ వ్యవస్థ.

ప్లాస్టిక్ బ్యాగ్ — ( ఉత్సాహంతో ) చూడాల్సిందింకా ఎంతో ఉంది. మనం ఇప్పటికే ఎన్నో

| | |
|---|---|
| | అద్భుతమైన విషయాలు చూశాం. అవెంతో వైవిధ్యం గలవి. |
| నెరేటర్ | ఆ రెండూ తమ ప్రయాణాన్ని కొనసాగించాయి. ఒకటి ఏం జరుగుతుందో గమనిస్తూ, మరొకటి తదుపరి ప్రదేశాన్ని చూడటానికి ఆగలేకుండా...మాటల్లోనే అవి ఆస్ట్రేలియా తీరాన్ని చుట్టేసాయి. ఈశాన్య ఆసియా తీరం పైకి వెళ్ళడానికి ప్రయత్నిస్తున్నాయి. ఇంతలో ఎదో...అతిథి దృష్టి నాకర్శించింది. అది తొందరగా వెనుతిరిగి చూసి, తన శక్తినంతా కూడా తీసుకొని చెవులు చిల్లుల్లు పడేలా అరిచింది. |
| ప్లాస్టిక్ బ్యాగ్ | ( బిగ్గరగా మరియు చెవులు చిల్లులు పడేలా ) ఏం జరుగుతోంది ? నాకు దూరంగా ఉండు. మీరేం చేయడానికి ప్రయత్నిస్తున్నారు ? |

| | |
|---|---|
| నెరేటర్ | పసిఫిక్ సముద్రంలోని గ్రేట్ పసిఫిక్ గార్బేజ్ ప్యాచ్ ను చూస్తూ సముద్ర జ్ఞానం లేని దానిలా ఉండిపోయింది. ప్రపంచంలోని చెత్త అంతా అక్కడ చేరింది. దాని పరిమాణమూ పెరుగుతోంది. ఫలితంగా తనపై, అక్కడి జీవులపై ఏ విధమైన ప్రభావం చూపుతుందోనని ఆందోళన చెందుతోంది. కొద్ది క్షణాలు తన ఆలోచనలను ఆపి వెనకవైపు చూసింది. అతిథి అలా ఎందుకు అరిచిందో పరీక్షించి చూడసాగింది. తన అలసత్వం వాగ్దాన భంగానికి కారణం కాబోతుంది. ఎందుకంటే ఓ లెధర్ బ్యాక్ టర్టిల్ అతిథి దగ్గరికి ఈదుకుంటూ వచ్చి దాన్ని తినడానికి ప్రయత్నించింది. |
| సముద్రం | ( బెదిరిస్తూ ) టర్టిల్ నువ్వెళ్ళి పో |
| లెధర్ బ్యాక్ టర్టిల్ | ( చిరాకు పడుతూ ) నేను కేవలం తినడానికి ప్రయత్నిస్తున్నా నాన్నొంటరిగా ఎందుకు వదిలేయవు ? |
| సముద్రం | ( తీక్షణంగా ) అది నీ ఆహారం కాదు. |
| లీధర్ బ్యాక్ టర్టిల్ | ( తికమక పడి ) కాని అది నా ఆహారమే. దాన్నో సారి చూడు. |
| నెరేటర్ | ఈ గందరగోళాన్ని చూసి సముద్రం పగలబడి నవ్వింది. అతిథి చాలా వరకు జెల్లీ ఫిష్ లా ఉంది. అది టర్టిల్ కెంతో ఇష్టమైన ఆహారం. |
| సముద్రం | ( తీక్షణంగా ) దాన్నుండి దూరంగా వెళ్ళమని సలహా ఇస్తున్నా. ఎందుకంటే అది నా అతిథి. అంతే కాకుండా నువ్వు దాన్ని తింటే నీకెంతో హాని కలుగుతుంది. |
| నెరేటర్ | అతిథిని ఒంటరిగా వదిలి వెళ్లేముందు సముద్రం మరియు లెధర్ బ్యాక్ టర్టిల్ ల మధ్య మరికొంత సమయం మాటల యుద్ధం జరిగింది. అప్పుడు సముద్రం సమాధాన పడగా అతిథి బాధ పడింది. |

ప్లాస్టిక్ బ్యాగ్ ( విచారంతో ) దాన్నుండి రక్షించినందుకు ధన్యవాదాలు. కాని నేనెలా హాని కలిగిస్తాను. నేనో మంచి రుచికరమైన ఆహారాన్నవుతా ననుకుంటా.

సముద్రం ( నవ్వుతూ ) నీ మీద నా కెలాంటి కోపం లేదు. నీ సాంగత్యం ఎంతో హాయి కలిగించింది. నువ్వు బాగా పరిశీలిస్తావ్, తొందరగా నేర్చుకొంటావ్. కాని జీవులు నిన్ను తింటే వాటికి ఊపిరాడకుండా అవుతుంది లేదా ఒక్కసారి వాటి పొట్ట లోకి ప్రవేశించాక అవి ఆకలితో చనిపోవచ్చు. మనం ప్రపంచ సముద్రాల గుండా పయనిస్తున్నప్పటికీ, నువ్విక్కడి దానివి కావు. ఇక నేను లెథర్ బ్యాక్ టర్టిల్ ను చూడకపోవడానికి కారణం నేను మన కుడి పక్కన ఉన్న గ్రేట్ పసిఫిక్ గార్బేజ్ ప్యాచ్ ను చూస్తూ ఉండడమే.

ప్లాస్టిక్ బ్యాగ్ ( తికమక పడిపోయి ) నాకేం కనిపించడం లేదే.

సముద్రం దాన్ని చూడటం చాలా కష్టం. ఇక్కడున్న చెత్తలో అధిక భాగం ఎన్నో ఏళ్ళుగా సముద్రం చుట్టూ తిరుగుతోంది. ఎన్నో చిన్న ముక్కలుగా విడిపోయింది. దానిలోని అతి చిన్న ప్లాస్టిక్ భాగాలు ఎక్కువగా పక్షులు, టర్టిళ్ళు. మరి ఇతర జీవుల పొట్టల్లోకి చేరిపోతాయి. అవి వాటికి, వాటిని తినే ఇతర జీవులకూ హానికరమైనవి.

ప్లాస్టిక్ బ్యాగ్ ( విచారం తో ) అదెంతో భయంకరం

సముద్రం ( నిజానికి ) అది నిజంగా భయంకరమైనదే ... అదెంతో సిగ్గు పడాల్సిన అంశం కూడా ... కాని మనం దర్శిస్తున్న ఈ అందమైన ఆవరణ వ్యవస్థల మధ్య ఎంతో కాలుష్యం ఉంది. ఇదంతా దాదాపుగా మానవుడి కారణంగానే జరిగింది. కాని దాని గూర్చి నేను గాని, నాలో ఆవాసం ఉండే ఇతర జీవులు కాని ఏమీ చేయలేం.

ప్లాస్టిక్ బ్యాగ్ మీరు మాట్లాడే దేమిటో నేను నిజంగా చూడాలనుకొంటున్నాను. మనం వెళ్ళి ఆ చెత్తనంతా చూద్దామా ?

నెరేటర్ సముద్రం అమెరికా పశ్చిమ తీరంలో ఉన్న కాలిఫోర్నియా ఉత్తర తీరం వైపు, పసిఫిక్ మహా సముద్రంకు అడ్డంగా ఈదడం మొదలెట్టింది. వారు గ్రేట్ పసిఫిక్ గార్జేజ్ ప్యాచ్ వైపు ప్రయాణిస్తున్న కొద్దీ..ఉపరితలం కిందుగా చిన్న ప్లాస్టిక్ ముక్కలు ఇతర పదార్థాలు తేలియాడటం చూడసాగారు. అదెంతో అసహ్యంగా ఉంది. ఈ ప్యాచ్ వేల మైళ్ళు విస్తరించి ఉంది. వారు నిశ్శబ్దంగా ప్రయాణించారు ... తీరానికి దగ్గరగా వెళ్తున్న కొద్దీ, నీరు శుభ్రంగా కనిపించింది.పొడవైన నిర్మాణాలు, శబ్దం చేయకుండా అటూ ఇటూ కదల సాగాయి.

ప్లాస్టిక్ బ్యాగ్ ( ఉత్సుకతతో ) మనం ఇక్కడికి చేరామా ? ఇదేనా మీరు నన్ను తీసుకెళ్లాలనుకున్న చోటు ?

నెరేటర్ సముద్రం కేవలం నవ్వుతూ, అన్వేషకుడిని ఆవరణ వ్యవస్థ అంచు దాకా ఈద

మంది. అదొక జలాంతర వనంలా ఉంది. పలుచని బెరడు గల పొడవైన చెట్లు కదులుతున్న నీటిలో అటూ ఇటూ ఊగడం కన్పిస్తోంది. నీరు చల్లగా, పారదర్శకంగా ఉంది. అడుగు భాగం దాకా స్పష్టంగా చూడటం సాధ్యమౌతోంది. ఇద్దరూ కలిసి జలాంతర కెల్ప్ వనాన్ని చేరారు. అవి 100 ఫీట్ల కన్నా ఎక్కువే పొడవున్నాయి.

అన్వేషకుడు ఆ కెల్ప్ వనంలో పై నుండి కింది దాకా ఈదుతూ, అక్కడ ఆవాసం ఉన్న జీవులన్నిటినీ గమనించసాగాడు. కెల్ప్ వనం ఒంటరి కాడలతో ఏర్పడింది. అవి అడుగు భాగంలో లంగరు వేసుకుని ఉన్నాయి. పై భాగం దాకా పత్రాల వంటి నిర్మాణాలు కలిగి ఉన్నాయి.

ఉపరితలం వైపు నత్తలు పత్రాల వంటి నిర్మాణాలను నములుతున్నాయి. సీ ఆట్టర్లు చుట్టూతా ఆడుకొంటూ ఈదుతున్నాయి. కిందికి వెళ్తున్న కొద్దీ రకరకాల ఆకారాలు, పరిమాణాలు, రంగుల్లో ఉన్న చేపలు ఈదుతూ కెల్ప్ ల వెనక దాక్కుంటున్నాయి. అతిథి కిందికి మెల్లగా వెళ్తూ, కాంతి పై నుండి క్రిందికి ప్రసరించడం చూశాడు.

సముద్రం | ( చివాట్లు పెడుతూ ) చాలా జాగ్రత్తగా ఉండు. అవి నీకు తీవ్రమైన హాని కలిగించవచ్చు.

ప్లాస్టిక్ బ్యాగ్ | ( అఘాతం కలిగి ) యైక్స్ ! అదేంటి ? అది అక్కడెందుకుంది ?

సముద్రం | అదొక సీ ఆర్చిన్ వైవిధ్యం గల ఆవరణ వ్యవస్థల్లో....అవేన్నో కన్పిస్తూనే ఉంటాయి. వేళ్ళవంటి నిర్మాణాలలో ఒక్క దగ్గర నాటుకొని ఉన్న శైవలాలను అవి ఇష్టంగా తింటాయి. ఉపరి భాగంలో మనం చూసిన సీ ఆట్టర్స్ ను గుర్తుంచుకొని ఉంటావే. అవి నీటిని తాగడాన్ని ఇష్టపడతాయి.

ప్లాస్టిక్ బ్యాగ్ | అయితే అవన్నీ ఒకదానినొకటి తింటాయన్నమాట ?

సముద్రం | అవును, చాలా వరకు కెల్ప్ తన ఆహారాన్ని తానే తయారు చేసుకుంటుంది.

ప్లాస్టిక్ బ్యాగ్ | మొక్కల్లాగానా ?

సముద్రం | ముమ్మాటికీ ...

నెరేటర్ | అతిథి కెల్ప్ వనం అడుగుభాగాన్ని అన్వేషించడం కొనసాగించాడు. అక్కడ మరిన్ని సీ అర్చిన్లు, అనేక రకాల సీ స్టార్లు, రొయ్యలు, పీటలు కనిపించాయి అది కొంత సేపు కెల్ప్ వనంలో ఈడింది. అయితే కెల్ప్ నుండి వెళ్తున్న ప్రతి చేప నల్లని నీడను కలిగించడం గమనించింది... మరో టర్టిల్ వచ్చి దాన్ని తినడానికి ప్రయత్నిస్తే ఎలా ? సముద్రంతో మాట్లాడినప్పుడు ఇక్కడ సార

| | |
|---|---|
| | చేపలు సైతం ఉన్నట్లు తెలిసింది. వాటిలో ఒకటి వచ్చి దాడి చేస్తే ఎలా ? |
| ప్లాస్టిక్ బ్యాగ్ | ( ఉత్సాహం లేకుండా సముద్రంతో ) నేను ఇక్కడి నుండి వెళ్లిపోవాలనుకుంటున్నా. నాకు భయం కలుగుతోంది. ఇక్కడ బాగా చల్లగా ఉంది కూడా. మనం ఎక్కడి కెళ్ళినా చాలా చల్లగానే ఉంది. ఈ సముద్రంలో వెచ్చని ప్రదేశాలే లేవా ? |
| సముద్రం | మంచిది. ఈ చల్లటి నీటిలో ఇంకా కొద్ది దూరం వెళ్తే చాలు వెచ్చని నీరున్న ప్రాంతాలు వస్తాయి. అవెంతో లోతు తక్కువ ప్రాంతాలు మనం చూసిన ప్రదేశాల కన్నా లోతు తక్కువ ప్రాంతాలు. |
| నెర్రేటర్ | అమెరికా పశ్చిమ తీరం వెంట వారి ప్రయాణం కాసాగింది. కెల్ప్ వనాల్ని, గ్రేట్ పసిఫిక్ గార్బేజ్ ప్యాచ్ ను దాటుతూ, కోరల్ ట్రయాంగిల్ ప్రాంతాన్ని చేరారు. దీన్ని 'అమెజాగ్ ఆఫ్ ది సీ' అంటారు. అది దక్షిణ ఈశాన్య ఆసియా తీరప్రాంతంలో గల ట్రయాంగిల్ ప్రాంతం. |
| ప్లాస్టిక్ బ్యాగ్ | ( ఆవేశపడుతూ ) ఎన్ని రంగులు ! ఇలాంటి దాన్ని మనం ఇంతకూ ముందెప్పుడూ చూడలేదు. ఈ రంగు రాళ్ళేమిటి ? ఈ చేపలేమిటి ? ఏం జరుగుతోంది ? మనం ఎక్కడున్నాం ? |
| సముద్రం | ( ఉల్లాసంగా ) వేగం తగ్గించు. వేగం తగ్గించు. అవన్నీ ఆ ప్రాంతంలో నాటుకొని ఉన్నాయి. నాక్కనిపించే ఒకే భేదం అవి రంగుల్లో ఉండటమే. ఎవరో పెయింట్ తీసుకొని వచ్చి ఈ ప్రాంతంలో వెదజల్లి ఉంటాడనుకొంటున్నావా ....కాదు... కాదు... వీటిని కోరల్స్ అంటారు. ఇవన్నీ కలిసి రీఫ్ గా ఏర్పడతాయి. ఈ ఆకారాలు చూడు. కొన్ని శాఖలు కలిగి ఉంటే, మరికొన్ని గుండ్రంగా ఉన్నాయి. మరికొన్ని టేబుళ్ళ వలే చదునుగా వున్నాయే అవన్నీ కోరల్సే ... ప్రతిభాగం...అదే నువ్వు రాయి అంటున్నావే అవికొన్ని వందల చిన్న జీవుల వల్ల ఏర్పడింది. అవి వాటి కణ జాలాల్లో ఇంకా చిన్నవైన శైవలాలను కలిగిఉంటాయి. అవే వాటికి రంగు నిస్తాయి. |
| ప్లాస్టిక్ బ్యాగ్ | ( ఆసక్తితో ) అయితే శైవలాలను తింటున్నాయన్న మాట ? |
| సముద్రం | కాదు....కాదు...వాటి నోర్లు చిన్నవిగా ఉంటాయి. అవెక్కువగా ప్లాంక్ టన్ ను తింటాయి. అవి నీలి తిమింగలం తినే క్రిల్ కన్నా చిన్నవి. అవెంత చిన్నవంటే వాటిని చాలా వరకు మనం చూడలేం. కాని అవి మన చుట్టూ ఉన్నాయి. వాటినే అవి తింటాయి. |
| ప్లాస్టిక్ బ్యాగ్ | ( దిగ్భ్రమ చెంది ) అయితే మరి శైవలాలేం చేస్తున్నాయ్ ? |
| సముద్రం | శైవలాలు వాటి రక్షణ కోసం కోరళ్ళ లో నివసిస్తుంటాయి. అవి కిరణ జన్య సంయోగ క్రియ ద్వారా తమ ఆహారాన్ని తామే ఉత్పత్తి చేసుకుంటాయి. అంటే కెల్ప్ వనం లోని కెల్ప్ లేదా నేలపై ఉండే మొక్కల్లా. ఇతర జీవులు తినకుండా రక్షణ కోసం అవి కోరల్స్ కణజాలంలో జీవిస్తాయి. అందుకు |

బదులుగా అవి తాము ఉత్పత్తి చేసే ఆహారంలో కొంత భాగాన్ని కోరల్స్ కు అందిస్తాయి.

ప్లాస్టిక్ బ్యాగ్ — ఈ ఏర్పాటు ఎంతో బాగుంది. నేల పైకి వెళ్ళాక నన్ను రక్షించే అలాంటి స్నేహితుడొకడిని కనుక్కోవాలి. కాని దానికి బదులుగా నేనేమివ్వగలనో నిర్ణయించుకోవాల్సి ఉంది.

సముద్రం — ( ఉల్లాసంగా ) హా..హా..అదొక మంచి ఆలోచనలా ఉంది... ఇక్కడ జీవించే ఇతర జీవులన్నిటినీ చూడటానికి మనం ప్రయత్నిద్దాం.

నెరేటర్ — అవి రెండూ, చుట్టూ ఈదుతూ అన్ని రకాల చేపలను చూసాయి. చిన్నవి, పెద్దవి, ఎరుపు, ఆకుపచ్చ, నీలి, బహుళ రంగులవి, చుక్కలవి, చారలవి, కొన్ని ఒంటరిగానే ఈదేవి. మరికొన్ని గుంపులుగా తిరిగేవి. కొన్ని సముద్రం అడుగున కూర్చున్నవి, పెద్ద తల ఉన్నవికొన్ని, మరికొన్ని పాముల్లా ఉన్నవి చూసారు. కేవలం చేపలే కాకుండా సీ ఆర్చిన్లు, పురుగులు, స్టార్ ఫిష్, లోబ్ స్టర్ లు, క్లాములు, కోరల్స్ పై కనిపించే వింత జీవులను చూసారు. నిజంగా అదెంతో అద్భుతమైన అనుభవం.

ప్లాస్టిక్ బ్యాగ్ — ( అలసి పోయి ) ఈ రంగులు, మెరుపులు, కదలికలతో నాకు తల తిరిగినట్లవుతోంది. అలసట కలుగుతోంది. మనం ఇంకెక్కడికైనా వెళ్ళాల్సి ఉందా ?

సముద్రం — స్నేహితుడా ! ఇప్పటికే మనమెంతో చూశాం. ఐయింటిలో నాలుగు ఓషన్ బేసిన్లకు వెళ్ళాం. ఒక్క ఆర్కిటిక్ ఓషన్ మాత్రం వదిలేసాం. కానీ నీకోటి అవగతమైందా ?

ప్లాస్టిక్ బ్యాగ్ — ( తిక మక పడి ) హుమ్ నాకేమి తెలియదు. అయితే మన ప్రయాణంలో వివిధ ఆవరణ వ్యవస్థలను చూశాం.

సముద్రం — నన్ను...దాన్ని మరో విధంగా చెప్పనీయ్. నీటిలోకి ప్రవేశించకుండా ఆఫ్రికా లోని సహారా ఎడారి నుండి, చిలీలోని అటకామా ఎడారికి ప్రయాణించ వచ్చనుకుంటున్నావా ?

ప్లాస్టిక్ బ్యాగ్ — ( తికమక పడి ) అవెక్కడున్నాయో నాకు ఖచ్చితంగా తెలియదు. కాబట్టి మీ ప్రశ్నకు నేను జవాబు చెప్పలేను.

సముద్రం — ఆఫ్రికా మరియు దక్షిణ అమెరికా రెండు వేరు వేరు ఖండాలు కాబట్టి రెండింటి మధ్య ప్రయాణించాలంటే..నువ్వు ఓడనో లేదా విమానమో ఎక్కాల్సి వుంటుంది. ఇక మనం దర్శించిన సముద్రాలన్నీ ఒక దాని ఒకటి కలిసి ఉన్నాయి. అందువల్లే ఒక ప్రదేశం నుండి మరో ప్రదేశానికి వెళ్ళడం ఏంతో సులువైంది.

నెరేటర్ — ఈ సంభాషణ కొనసాగుతుండగానే సముద్రం అతడి కొత్త స్నేహితుడు

వారు మొదట కలిసిన హిందూ మహా సముద్రానికి చేరారు. తీరం వైపు ఈదుతూ వెళ్తున్న అతిథికి ఒక యుక్తమైన ఆలోచన వచ్చింది.

ప్లాస్టిక్ బ్యాగ్ — ( ఆసక్తితో ) మీరెన్నో ఆశ్చర్యకరమైన ప్రదేశాలు చూపించారు. వాటిని చూడటం, నేర్చుకోవడం ఎంతో ఆసక్తికరంగా ఉంది. కాని ఇంవెందుకు ప్రాముఖ్యమైనవి ?

సముద్రం — అది చాలా కీలకమైన ప్రశ్న. నువ్వడిగినందులకు చాలా సంతోషంగా ఉంది. ఈ విషయంలో కొంత సాంకేతిక సమాచారం ఇవ్వాల్సి ఉంది. నువ్వేం ఇబ్బంది పడవని ఆశిస్తున్నాను. మన ప్రయాణంలో మనం తీరం దగ్గరికి వెళ్ళినప్పుడల్లా ఎన్నో పెద్ద చేపల పడవలు నీటిపై ఉండటం చూశాం. ఎందుకంటే సముద్రంలోని లోతు  తక్కువ ప్రాంతాలు ఎక్కువ జీవులను కలిగి ఉంటాయి. ఇవి ప్రపంచ సముద్రాల్లో 7 % భాగాన్నే ఆక్రమిస్తాయి. భూమి యొక్క 44% జనాభా, సముద్రానికి 150 కి.మీ పరిధిలోనే కేంద్రీకృతమై ఉంది. ఎందుకంటే ఈ జనాభా జీవనానికి ఈ తీర ప్రాంతం పైనే ఆధారపడి ఉంది. అంటే ఇక్కడే మానవ కార్యకలాపాల ప్రభావం కన్పిస్తుంది. రన్ ఆఫ్,  బహిర్వ్యూహము, కాలుష్యం, మితిమీరి చేపలు పట్టడం వల్ల చాలా వనరులు ప్రమాదంలో పడుతున్నాయి. సముద్ర మట్టాలు పెరగడం, ఉప్పెనల వల్ల సముద్రానికి దగ్గరగా ఉన్న పట్టణాలు ఇతర మౌలిక వసతులు అపాయంలో పడుతున్నాయి. భూతాపం, సముద్రాల మట్టాలు పెరగడం వల్ల  సునామీలు మరియు తుఫాన్ల వంటి సహజ విపత్తులు ఎక్కువౌతున్నాయి.

నెరేటర్ — ఇదంతా అతిథికి అర్థమైనట్లు లేదు. కాని దానికో విషయం  మాత్రం అర్థమైంది. అదే మానవులు తమ జీవనం కోసం సముద్ర ఆవరణ వ్యవస్థలపై ఆధారపడతారని వాటి సంరక్షణకు వారెంతో బాధ్యత వహించాలని ఇసుకతో నిండిన బీచ్ లు, కొబ్బరి చెట్ల వరుసలు, రాళ్ళ కూర్పులను చూసినపుడు అతిథి గొంతు చించుకొని అరిచింది.

ప్లాస్టిక్ బ్యాగ్ — ( ఉద్రేకంతో) ఆగండి. ఈ ప్రదేశాన్ని నేను గుర్తు పడతా. ఈ చెట్లు చూస్తే తెలిసినవిగానే ఉన్నాయి. బహుశా నేనిక్కడి నుండే వచ్చానేమో ?

సముద్రం — కావచ్చు. ఈ విషయం నాకన్నా నీకే బాగా తెలుసు. నువ్వీ మడ అడవి నుండే

వచ్చావా ?

ప్లాస్టిక్ బ్యాగ్ — ( కొద్ది విచారంతో ) నాకు తెలియదు. నన్ను ఒక నదిలోకి విసరడం, కొన్ని రోజుల తరువాత మీరంటున్న మడ అడవులను చేరా ... అక్కడి చెట్ల వేర్లను తట్టుకొని కొన్ని రోజులున్నా. తుఫాను వచ్చిన తరువాత విడిపోయి....నిన్ను కలవడం గుర్తుంది.

సముద్రం — అలాగే జరిగి ఉంటుంది. నువ్వు తట్టుకొన్నది మడ చెట్ల వేర్లకు. తీరం ఉన్న దగ్గరల్లా నేను నేలకు తాకుతా. మడ అడవులతో పాటు అక్కడి తీర ప్రాంత ఆవరణ వ్యవస్థలకు నేనే ఆధారం. వాటికి నా నుండి మరియు నాలోకి ప్రవహించే నదుల నుండీ నీరు లభిస్తుంది. నువ్వీ ఆవరణ వ్యవస్థను గుర్తిస్తున్నావు కాబట్టి నిన్ను తిరిగి అక్కడికే పంపిస్తా.

ప్లాస్టిక్ బ్యాగ్ — ( భయం మరియు విచారంతో ) కానీ నేనక్కడేం చేస్తాను ? నేను నీతో ఉండవచ్చా.

నెరేటర్ — ఈ ప్రయాణంలో సముద్రం తన అతిథి పట్ల కొంత దయా గుణం ప్రదర్శించినప్పటికీ, ఆఖరికి అతని స్థానం ఇక్కడ గాని, మడ అడవుల్లోనూ కాదని గుర్తించింది.

సముద్రం — ( మృదువుగా / క్షమాపణ స్వరంతో ) నన్ను క్షమించు. నువ్వికక్డి వాడివి కావు. నిన్ను నేను మడ అడవులకే పంపిస్తాను కాని, త్వరలోనే ఎవరైనా గుర్తిస్తారని ఆశిస్తున్నా

నెరేటర్ — సముద్రం అతడిని ఓ స్నేహపూరిత అలపై మడ మొక్కల్లోకి పంపించింది.

( మెత్తని అలల ధ్వని )

అతిథి లోనికి వచ్చాక ప్రమాదం లేని ఒక ప్రదేశాని కై వెతికింది. అలా వెతుకుతున్న క్రమంలో భక్షకుల కనబడకుండా మద మొక్కల వేర్లలో దాక్కుంటున్న చేపపిల్లలు,ఈళ్ళు, పీతలు మరియు నత్తలు, అడుగుబాగంలో ఆయిస్టర్లు,బార్నకిల్లు కనిపించాయి. పైన ఎగురుతున్న కింగ్ ఫిషర్ ను చూస్తున్న అతడిని, నీటి నుండి బయటకు తీయడం జరిగింది. స్థానిక విద్యార్థుల బృందం ఒకటి మడ మొక్కల నుండి తుక్కును తొలగిస్తుంది. ఈ ప్లాస్టిక్ బ్యాగ్ కూడా..ప్లాస్టిక్ వ్యర్ధాలున్న వారి చెత్త బుట్టలోకి వెళ్ళి పోయింది. ఈ ప్లాస్టిక్ వ్యర్థం పునర్వినియోగ కేంద్రానికి పంపబడుతుంది. ప్లాస్టిక్ బ్యాగ్ ప్రయాణం ఇలా దాదాపుగా ముగిసిపోయింది . కాని అదేంటో గుర్తుంచుకోదగిని ప్రయాణం.

★★★★★★★★★★★★★★★★

ప్రశ్నలు – జవాబులు

1. ప్రశ్న — సహారా ఎడారి ఏ ఖండంలో ఉంది ?

   జ — ఆఫ్రికా